పరిశ్రమల ఏర్పాటుకు మరింత ప్రోత్సాహం

-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి

-టిఎస్ ఐపాస్ ద్వారా కొత్త పరిశ్రమలకు అనుమతులు మంజూరు

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ (డిఐపిసి) సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి,పాల్గొన్న జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ రవీందర్, తదితరులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 18, ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగ ప్రస్తుతం ఉన్న పరిశ్రమలకు తోడుగా మరిన్ని పరిశ్రమలు నెలకొల్పేందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం టిఎస్ ఐపాస్ చట్టం ద్వారా జిల్లాలో కొత్తగా పరిశ్రమల ఏర్పాటుకు మంజూరుతో పాటు అనుమతి ఇస్తున్నట్లు మేడ్చల్ ఇల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ (డిఐపిసి) సమావేశం జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ రవీందర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగ పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగ టిఎస్ ఐపాస్ చట్టం ద్వారా నూతనంగ పరిశ్రమలకు అనుమతి ఇవ్వాలని సూచించారు. ఆయా అనుమతులు,మంజూరుకు సంబంధించి పురోగతిపై సమీక్షించారు. జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ ఒక ఎస్సీ పారిశ్రామికవేత్తకు రూ.1,20,225, ఎస్టీ పారిశ్రామికవేత్తలు 12మందికి రూ.31,63,635 పెట్టుబడి రాయితీ కింద మంజూరు చేయటం జరిగిందన్నారు. అదే విధంగ 4పరిశ్రమలకు ముడిసరుకులు వాటిలో 3బొగ్గు, 1.ఆల్కహాల్ యూనిట్లను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశ్రమలకు వీలైనంత త్వరగా అనుమతులు ఇచ్చి వారిని ప్రోత్సహించాలని దీని వల్ల ఎంతో మందికి ఉపాధి లభిస్తుందన్నారు. చుట్టు పక్కల పరిసర ప్రాంతాల్లో పలు పరిశ్రమలు ఉన్నప్పటికీ వాటికి తోడుగా మరిని పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ఆసక్తిని చూపుతున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సకాలంలో అందించాలని అధికారులును జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి ఆదేశించారు. పరిశ్రమల ఏర్పాటుకు అనుమతుల విషయంలో వివిధ శాఖలలో పెండింగ్‌లో ఉంటేవాటిని పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతించాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుతోనే ఉపాధి లభిస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజరన రవీందర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

ఘటకేసర్ మున్సిపాలిటీ సర్వే నెంబర్ 166లో 100పడకల ఆసుపత్రి నిర్మాణానికి 2 ఎకరాలు, 229 సర్వే నంబర్‌లో ఇంటిగ్రేటెడ్ వెజ్-నాన్ వెజ్ మార్కెట్‌కు 2-10 ఎకరాల స్థలం కేటాయించాలని కోరుతూ మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీష్‌కు వినతపత్రాన్ని అందజేస్తున్న ఘటకేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావన్ జంగయ్య యాదవ్,కమిషనర్ వేమన రెడ్డి

-ఘటకేసర్ నవంబర్18,ప్రభాతవార్త

నో ఎంట్రీ సమయాల్లో తిరిగే వాహనాలకు తప్పనిసరిగా పరిషన్ తీసుకోవాలి

- సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్‌రావు

- సైబరాబాద్ పరిధిలో మై ట్రాన్స్‌పోర్టు ఈస్ సెఫ్ యాప్ ఆవిష్కరణ

సమావేశంలో మాట్లాడుతున్న సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసరావు.

భారీ వాహనాల యాజమానులతో చర్చిస్తున్న ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసరావు.

రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదారాబాద్, నవంబర్ 18, (ప్రభాతవార్త) :

నో ఎంట్రీ సమయాల్లో తిరిగే భారీ వాహనాలకు ప్రైవేటు బస్సులు, ఆర్ఎంసీ, కన్స్ట్రక్షన్ వాహనాలు, స్కూల్ బస్సుల కోసం ప్రత్యేక స్టిక్కర్లు రూపొందించామని, ట్రాఫిక్ రద్దీ, రోడ్డు భద్రతా దృష్ట్యా అవసరమైన వాహనాలకు మరియు రూట్‌లో మాత్రమే పర్మిషన్ తీసుకోవాలని సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్‌రావు తెలిపారు. శుక్రవారం సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్‌లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో భారీ వాహనదారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మై ట్రాన్స్‌పోర్టు ఈస్ సెఫ్ అనే యాప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ... సైబరాబాద్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ, వినియోగదారుల భద్రత దృష్ట్యా, ప్రైవేటు ట్రాన్స్‌పోర్టు వాహనాలకు మై ట్రాన్స్‌పోర్ట్ ఈస్ సేఫ్ అనే అప్లికేషన్ ద్వార ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఉన్న స్టిక్కర్లను రూపొందిచామన్ని, నో ఎంట్రీ సమయాలలో ప్రత్యేక అనుమతి కలిగిన వాహనాలకు ఈ స్టికర్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. సైబరాబాద్ పరిధిలో భారీ వాహనాలకు ఉదయం 7.30 నుంచి 11.30 వరకు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10.30 వరకు అనుమతి లేదన్నారు. ప్రత్యేక కారణాల దృష్ట్యా ఎవరైనా ఇటువంటి వామనాలు తిప్పాలంటే సైబరాబాద్ కమీషనర్ గారి నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇటువంటి పర్మిషన్ తీసుకునే వాహనాలకు ఇక నుంచి క్యూఆర్ కోడ్ కలిగిన స్టిక్కర్లను అందజేస్తామని ఆయన వివరించారు. ఈ స్టిక్కర్లలో క్యూఆర్ కోడ్‌లో వానహనానికి సంబంధించిన అన్ని వివరాలు అంటే వాలిడిటీ, రూట్ ఇతర ముఖ్యమైన వివరాలు పొందుపరిచి ఉంటాయన్నారు. ఇకపై పర్మిషన్ తీసుకున్న వాహనాలన్ని ఈ ప్రత్యేక క్యూఆర్ కోడ్ కలిగిన స్టిక్కర్లను తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ డీసీపీ శ్రీనివాస్‌రెడ్డి, ఏసీపీ హనుమంతరావు, గచ్చిబౌలి సీఐ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఎక్కడ .?

-కిడ్నాప్ చేశారా.. లేక బంధించారా..!

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి

-ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తప్పిపోయాడంటూ పోలీసులకు ఫిర్యాదు

తాండూరు, నవంబరు 18, ప్రభాతవార్త:

ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఎక్కడా.. ఎవరైనా కిడ్నాప్ చేశారా... లేక బందించారా.. అంటూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. శుక్రవారం తాండూరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్మోహాన్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన రోహిత్‌రెడ్డి టిఆర్ఎస్ పార్టీలో చేరారని, అయితే, రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం తరువాత తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి కనిపించకుండా పోయాడని అన్నారు. ఎమ్మెల్యేను ఎవరైనా కిడ్నాప్ చేశారా.. లేక బందించారా .. తెలియడం లేదన్నారు. ఇదే విషయమై రాష్ట్ర టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు కనిపించకుండా పోయిన ఎమ్మెల్యేల అచూకికోసం స్థానిక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పత్రికలలో వచ్చిన సమాచారం మేరకు ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం తరువాత ఆ నలుగురు ఎమ్మెల్యేలను గత 20 రోజులుగా ప్రగతి భవన్‌లో నిర్బందించినట్లు పుకార్లు వినిపిస్తున్నాయని అన్నారు. ఎమ్మెల్యేలను నిర్బందించడం పలు అనుమానలకు తావిస్తోందన్నారు. ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలను ఒక్క రోజు కూడ తన అధికారిక నివాసంలో నిర్బందించలేరని అన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో అసలు నిజాలు బయటపడతాయనే భయంతోనే ముఖ్య మంత్రి కేసిఆర్ డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలను నిర్బందం నుండి విముక్తికల్పించే కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ అధిష్టానం ఆదేశించిందని అన్నారు. తాండూరులో కూడ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించిన కాంగ్రెస్ నేతలు, ప్రజలు ఆందోళనలో ఉన్నారని అన్నారు. తాండూరు ఎమ్మెల్యేను కూడ వెంటనే ప్రగతి భవన్ నుండి విముక్తి చేయాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి గత 20 రోజులుగా కనిపించకుండా తప్పిపోయాడని వెంటనే ఆయనను కనిపెట్టాలని పట్టణ సీఐ రాజేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉత్తంచంద్, జనార్దన్‌రెడ్డి, మాజీ ఫ్లోర్‌లీడర్ లింగదల్లి రవికుమార్, పట్టణ అధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు రామ్మోహాన్‌రెడ్డి

మేడ్చల్‌లో సందర్శించిన అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

మేడ్చల్‌లో సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

మేడ్చల్, నవంబర్ 18, ప్రభాతవార్త ః

మేడ్చల్ మున్సిపాలిటిలో శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య సందర్శించారు. ఈ సందర్భంగా మేడ్చల్ పట్టణంలో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్, వైకుంఠధామాల స్థల పరిశీలనచేశారు.అనంతరం పాత గ్రామ పంచాయతీ భవణాన్ని సందర్శించారు. ఆ స్థలాల వివరాలను మున్సిపల్ అధికారులతో తెలు సుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ అహ్మద్ సఫిఉల్లా, డిఈ విజయలక్ష్మి, టిపిఎస్ రాజీవ్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చక్రతీర్థంతో ముగిసిన అనంత పద్మనాభ స్వామి జాతర ఉత్సవాలు

ఆలయ కోనేటిలో స్వామివారికి స్నానం చేయిస్తున్న ఆలయ అర్చకులు

వికారాబాద్, నవంబర్ 18, ప్రభాతవార్త:

అనంతగిరిలో శ్రీ అనంత పద్మనాభ స్వామి జాతర ఉత్సవాలు శుక్రవారంతో ముగిసాయి. ఈ నెల 3వ తేదీ నుంచి శుక్రవారం వరకు 15 రోజుల పాటు జాతర ఉత్సవాలు జరిగాయి. ఈ జాతర ఉత్సవాల్లో ప్రతినిత్యం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ముఖ్యంగా రథోత్సవం రోజుల భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. 15 రోజుల పాటు అనంత పద్మనాభ స్వామి ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ముగింపు రోజున స్వామివారిని పల్లకిలో ఆలయ వీధుల్లో ఊరేగించి ఆలయ కోనేటి స్వామివారికి పుణ్యస్నానాలు చేయించారు. దీన్నే చక్ర స్నానం, చక్రతీర్థం అని పిలువడం జరుగతుంది. చక్రతీర్థం కార్యక్రమంతో స్వామివారి జాతరా ఉత్సవాలు ముగిసాయని ఆలయన అధికారులు తెలిపారు. ఉత్సవాలు విజయవంతంగా కొనసాగేందుకు సహకరించిన పోలీసు సిబ్బంది, భక్తులకు ఆలయ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

రిత్విక్ మృతిపై ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు

కొత్తూర్, నవంబర్ 18, ప్రభాతవార్త :

మూడు నెలల బాలుడు రిత్విక్ మృతిపై ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌కు బాలుడు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. కొత్తూర్ పురపాలకలోని తిమ్మాపూర్ సబ్‌సెంటర్ ఏఎన్ఎం మల్లమ్మను ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. 3నెలల రిత్విక్ మృతిపై అతని తండ్రి చిటికెల సురేష్ శుక్రవారం ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. తన మూడు నెలల కుమారుడి మృతికి కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ సబ్ సెంటర్‌లో పనిచేస్తున్న ఏఎన్ఎం మల్లమ్మ నిర్లక్ష్యమే కారణమని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. వ్యాక్సిన్ వేసేటప్పుడు మల్లమ్మ నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. తాము ఎంత చెప్పినా వినకుండా ఒక చేత్తో సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ మరో చేత్తో వ్యాక్సిన్ ఇచ్చిందని అందువల్లే హేపీడోస్ వ్యాక్సిన్ వేసినట్లు తమకు అనుమానాలు ఉన్నాయన్నారు. తన కుమారునికి జరిగినట్లు మరెవరికి జరగకుండా ఏఎన్ఎం మల్లమ్మను వెంటనే విధుల నుంచి తొలగించాలన్నారు. ఆమెకు తగిన శిక్ష విధిస్తేనే ఇలాంటి ఘటనలు పునరావృతం కావని తెలిపారు.

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న బాలుడు కుటుంబ సభ్యులు

మన ఊరు-మనబడి పనులను త్వరగా పూర్తి చేయాలి

-అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టిన పనులన్నీటిని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు.శుక్రవారం కలెక్టరేట్‌లో మనఊరు-మనబడి కార్యక్రమం పురోగతిపై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో మన ఊరు-మనబడి కింద ఎంపికైన 317 పాఠశాలల్లో ఇప్పటికే పనులు పూర్తయిన అదే విధంగా ఇంకా గ్రౌండింగ్ కానీ పాఠశాల వివరాల గురించి అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు.దారూర్ మండలంలో గ్రౌండింగ్‌లో వెనుకబడి ఉన్న దృష్ట్యా కేటాయించిన శాఖ ద్వారా వెంటనే పనులు చేపట్టాలని ఆయన ఆదేశించారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనుల జాబితాను సమర్పించాలని అదేవిధంగా అట్టి పనులు పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు.ఇప్పటికే అంచనాలు సమర్పించిన పనులకై పరిపాలనాపరమైన మంజూరు తీసుకోవాలని ఆయన తెలిపారు.తక్కువ ఖర్చుతో కూడిన పాఠశాలల మరమ్మతుల పనులు పూర్తి చేయాలని ఆయన తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి,పంచాయతీరాజ్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి,టిఎస్ ఈడబ్ల్యుఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజు,ఆర్‌అండ్‌బి ఏఈ లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ళ పరిసర ప్రాంతాలకు సమయానికి బస్సులను నడిపించాలి

-ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ డిమాండ్

చేవెళ్ల మండల కేంద్రంలో ధర్నా చేస్తున ఎస్ఎఫ్ఐ నాయకులు

చేవెళ్ళ,నవంబర్ 18,ప్రభాతవార్త

చేవెళ్ల పరిసర ప్రాంతాలకు సమయానికి బస్సులను నడిపించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో బస్సుల సమస్యలను పరిష్కరించాలని దర్నా చేశారు. చేవెళ్ల జాతీయ రహదా రిపై పెద్ద ఎత్తున రాస్తారోకో చేయడంతో ట్రాఫిక్ స్థంబించింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు సంఖ్యకు అనుగుణంగా కళాశాలలు, పాఠశాలల సమయానికి అనుకులంగా ఆర్టీసి అధికారులు బస్సులను నడిపించాలన్నారు. బస్సు చార్జీలు పెంచి విద్యార్దులు పాసులు తీసుకున్న సమ ర్బన్ బస్సులల్లో అనమతించకపోవడం సరికాదన్నారు.బస్సులను సమయానికి నడుపడంతో పాటు విద్యార్థులకు సరిపడా బస్సులు వేయాలన్నారు. మోహిదిపట్నం డిఎం అదేశాలతో చేవెళ్ల ఆర్టిసి బస్ స్టేషన్ కంట్రోలర్ రాత పూర్వకంగా విద్యార్థులను సబర్బన్ బస్సులల్లో పాసులకు అనుమతిస్తామని రాసిఇవ్వడంతో విద్యార్థులు ధర్నాను విరమించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు అల్లి దేవేందర్, శ్రీకాంత్, రమేష్, విగ్నేష్ పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తే పీడీ యాక్టు నమోదు

వివరాలను వెల్లడిస్తున్న డిఎస్పీ

-గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు-రిమాండ్‌కు తరలింపు

-పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి

కొడంగల్,నవంబర్ 18ప్రభాతవార్త

యువత భవిష్యత్తును నాశనం చేసే నిషేదిత గంజాయిని విక్రయిస్తే పీడీ యాక్టు తప్పదని డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి హెచ్చరించారు.అక్రమ గంజాయి పట్టివేతకు సంభందించిన వివరాలను శుక్రవారం కొడంగల్ పోలీస్ స్టేషన్‌లో విలేకరులకు వెల్లడించారు.గంజాయి సరఫరా జరుగుతుందని విశ్వసనీయ పక్కా సమాచారం మేరకు గురువారం కొడంగల్ ఎస్సై రవిగౌడ్ తన సిబ్బందితో సాయంత్రం 4గంటల సమయంలో రావులపల్లి అంతరాష్ట్ర చెక్‌పోస్టు సమీపంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. అదే సమయంలో అటువైపుగా బైక్‌పై అనుమానస్పదంగా వెళ్తున్న వ్యక్తిని పట్టుకోబోగా అతను తప్పించుకునేందుకు ప్రయత్నించగా పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని విచారించారు.కర్నాటక రాష్ట్రం గుల్బర్గా జిల్లా సేడం తాలూకాలోని చందాపూర్ గ్రామానికి చెందిన హీరాలాల్ సుమారు రూ.70వేల విలువ గల 1.715కేజీ గంజాయిని అక్రమంగా విక్రయించేందుకు కొడంగల్ వైపు వస్తుండగా ఎస్సై పట్టుబడిన గంజాయిని సీజ్ చేసి అతడిని అదుపులోకి తీసుకొని తహశీల్దార్ చేత పంచనామా చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం జరిగిందన్నారు.సంఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టాగా హీరాలాల్ తండ్రి వారి పొలంలో నిషేదిత గంజాయి సాగు చేసి తన దగ్గరకు వచ్చే వారికి విక్రయించే వాడని డీఎస్పీ తెలిపారు.గత 6 నెలల క్రితం అతడు మరణించడంతో నిందితుడు హీరాలాల్ సాగు చేసిన గంజాయిని కొడంగల్ పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు తెలిసిందన్నారు.దీంతో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.కాగా యువత జీవితాలను నాశనం చేసే మత్తు పదార్థాల విక్రయాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు తమకు తెలిసిన సమాచారం అందించాలని కోరారు.గంజాయిపై సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా గోప్యంగా ఉంచుతామని డీఎస్పీ తెలిపారు.గంజాయి విక్రయాలకు పాల్పడితే పీడీ యాక్టు తప్పదని హెచ్చరించారు.సమావేశంలో సీఐ శంకర్,ఎస్సై రవిగౌడ్ పాల్గొన్నారు.

శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యాసకులకు సర్టిఫికెట్ల పంపిణీ

-జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి

దేవరయాంజాల్‌లో ఉన్న వృత్తినైపుణ్య శిక్షణ కేంద్రంలో అభ్యాసకులకు సర్టిఫికెట్స్‌ను అందజేసిన మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, పాల్గొన్న జిల్లా అధికారి బలరామరావు, సెంటర్ ఇన్‌చార్జి జానకిరామ్, తదితరులు

శామీర్‌పేట,(మేడ్చల్ జిల్లా ప్రతినిధి), నవంబరు 18, ప్రభాతవార్త

దేవరయాంజాల్‌లో గ్రామ పరిధిలో ఉన్న వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ్మారెడ్డి సర్టిఫికెట్స్‌ను అందజేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో ఉన్న వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించి ఉత్తీర్ణత సాధించిన వారికి సర్టిఫికెట్స్‌ను ఆయ న అందజేశారు. దేవరయాంజాల్‌లో గల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించిన వారికి సర్టిఫికెట్ల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగ పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందిన సర్టిఫికెట్స్ పొందిన వారు అవకాశాలను కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కేంద్రం వద్ద ఆర్టీసి బస్‌స్టాప్ ఏర్పాటుకు డిపో మేనేజర్‌తో మాట్లాడుతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన,క్రీడల అధికారి బలరా మరావు, మున్సిపల్ కమిషనర్ జైతురామ్‌నాయక్, సెంటర్ ఇన్‌చార్జి జానకిరాములు, ప్యాకల్టీస్, సిబ్బంది, అభ్యాసకులు, పాల్గన్నారు.

అన్నను చంపిన తమ్ముడు

- తాండూరు మండలం గోనుర్‌లో దారుణం

తాండూరు, నవంబరు 18, ప్రభాతవార్త: రక్త సంబంధాన్ని మరిచిన ఓ తమ్ముడు తన అన్నను దారుణంగా హత్య చేశారు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరు మండలం గోనూర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఇందకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. గోనూర్ గ్రామానికి చెందిన మాచనూరు ఆశప్ప, లాలమ్మలకు నర్సప్ప, శ్రీనివాస్(40), శివకుమార్ ముగ్గురు కుమారులు. వీరికి 9ఎకరాల పొలం ఉంది. ఇందులో ఒక్క ఎకర పొలాన్ని ఇటీవల రూ.40లక్షలకు విక్రయించారు. వచ్చిన డబ్బుల విషయంలో అన్నదమ్ముల మధ్య గొడవలు జరిగాయి. అన్నదమ్ముల మధ్య గొడవ జరగడంతో శుక్రవారం సొంత పత్తి పొలంలో శ్రీనివాస్(40)ను తమ్ముడు శివకుమార్ మెడకు టవల్ చుట్టి ఊపిరాడకుండా చేసి హత్య చేశాడు. పక్క పొలంలో ఉన్న శ్రీనివాస్ భార్య బుజ్జమ్మ, బాబాయిలు గమనించి దగ్గరికి వెళ్లి చూశారు. అప్పటికే శ్రీనివాస్ మృతి చెందడంతో విషయాన్ని పోలీసులు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుని భార్య బుజ్జమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

సంఘటన స్థలంలో వివరాలు సేకరిస్తున్న పోలీసులు.

బెంబెలెత్తిస్తున శునకాలు

ఖైరతాబాద్, నవంబరు 18 ప్రభాతవార్త: ఖైరతాబాద్ పలు బస్తీల, కాలనీల ప్రాంతాలలో వీధి కుక్కలు జోరందుకుంటున్నాయి. వీటికి స్థానికంగా రాకపోకలు సాగించే పాద చారులు, వాహనదారులను ఎక్కడ కరుస్తాయో అన్న భయందోళనకు గురిచేస్తున్నారు. చేతిలో ఏదైన సంచి కనబడితే చాలా పరుగెత్తుకుంటూ వస్తాయని సంబంధిత వారికి తెలిపినా మూన్నాళ్ల ముచ్చటగానే తయారవుతుందని స్థానికంగా జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి కుక్కలైతే వాటికి మెడలో బిళ్ల ఉండాల్సిన అవసరం ఉంది. వీధి కుక్కలైతే ఒక్కసారిగా జమవుతున్నాయని ఈ సమస్య నుంచి కాపాడాలని వారు విన్నవించుకుంటున్నారు. స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి తగిన చొరవ తీసుకోవాలని వారు కోరుతున్నారు.

చెత్త డబ్బాల పంపిణి

చెత్తా డబ్బాలను పంపిణి చేస్తున్న కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్

పురానాపూల్, నవంబర్ 18 ప్రభాతవార్త: ప్రజలు తమ ఇండ్లలోని చెత్తాచెదారాన్ని ఇష్టానుసారంగా ఎక్కడిపడితే అక్కడ వేయరాదని మజ్లీస్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ సూచించారు. శుక్రవారం మెడికల్ అధికారితో కలిసి జిహెచ్ ఎంసి సిబ్బందికి చెత్తాడబ్బాలను పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,చెత్తా చెదారాన్ని ఎక్కడపడితే అక్కడ పడవేయ వద్దని, చెత్తాడబ్బాలల్లో వేయాలని డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ కోరారు. ప్రజలు తమ నివాసాలల్లోని చెత్తా చెదారాన్ని కింద వేయకుండా జిహెచ్ఎంసి సిబ్బందికి అందచేయాలన్నారు. వ్యాపారులు కూడా తమ షాపులల్లో చెత్తాను డబ్బాలలో వేయాలన్నారు. లేనిపక్షంలో జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మజ్లీస్ నాయకులు కె.శ్రీనివాస్, జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

రామస్వామి విగ్రహానికి ఘనంగా నివాళ్లు



మాజీ మంత్రి పి.రామస్వామి జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజాసింగ్, కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్ తదితరులు

బేగంబజార్, నవంబర్ 18 ప్రభాతవార్త: దివంగత మాజీ మంత్రి పి.రామస్వామి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసినట్లు గోషామహాల్ నియోజకవర్గం బిజెపి శాసనసభ్యులు టి.రాజాసింగ్, బేగంబజార్ కార్పొరేటర్ గొంటిశంకర్‌యాదవ్‌లు పేర్కొన్నారు. శుక్రవారం మాజీ మంత్రి పి.రామస్వామి జయంతిని పురస్కరించుకుని గౌలిగూడ చమన్ వద్ద ఉన్న పి.రామస్వామి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో పి.మాణిక్‌రావు, రాజుమహారాజ్, గోవింద్‌రాథి, బోయిని వెంక టేష్‌యాదవ్, కట్టరమేష్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ మెట్టువైకుంఠం, కట్టప్ప, వై.బాబుగురు, వందలాదిమంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు.

విద్యుత్‌తో ప్రమాదాలు పొంచి ఉన్నాయి జాగ్రత్త

కార్పొరేటర్ మహాలక్ష్మీరామన్‌గౌడ్ హెచ్చరిక

ఓరిగి పోయిన విద్యుత్ స్తంబాన్ని అధికారికి చూపిస్తున్న కార్పొరేటర్

హైదరాబాద్, నవంబరు 18 ప్రభాతవార్త: విద్యుత్ స్తంబాలు, విద్యుత్ వైర్ల వల్ల ప్రమాదాలు పొంచి ఉన్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ సూచించారు. శుక్రవారం ఆమె డివిజన్‌లోని రాజ్‌మహాల్ ప్రాంతంలో పర్యటిస్తుండగా ఒరిగిపోయిన విద్యుత్ స్తంబాన్ని చూడటం జరిగింది. వెంటనే ఆమె సంబంధిత విద్యుత్ శాఖ అధికారిని పిలిపించి బాగు చేయాలని ఆదేశించడం జరిగింది. వర్షాలు కురిసినప్పుడు, తీవ్రమైన గాలులు వీచినప్పుడు దురదృష్టవశాత్తు అనుకోకుండా విద్యుత్ వైర్లు తెగిపోవడం, స్తంబాలు నెలకోరగడం, వంగిపోవడం వంటివి సాధారణంగా జరుగుతూనే ఉంటాయని, ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు విద్యుత్ సిబ్బంది, ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మహేష్, మల్లేష్, సుధాకర్, శేఖర్ పాల్గొన్నారు.

శబరిమలకు పాదయాత్ర

పాదయాత్రలో అయ్యప్ప భజనలు చేస్తున్న స్వాములు

పేట్‌బషీరాబాద్, నవంబర్18 ప్రభాతవార్త: జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్య బృందం గురుస్వాములు అశోక్, సంపత్‌గౌడ్, రాజేశ్వర్‌ల ఆధ్వర్యంలో ఈనెల 2న సికింద్రాబాద్ గణేష్ ఆలయం నుంచి శబరిమలకు మహా పాదయాత్ర ప్రారంభమైంది. ఈ పాదయాత్ర తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ను దాటి కర్ణాటక రాష్ట్రానికి చేరుకున్న సందర్భంగా ఘనంగా అయ్యప్ప పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి సంపత్‌గౌడ్ మాట్లాడుతూ ఆరుగురు శంకరాచార్యులు, హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి ఆశీస్సులతో తనతో కలిపి 25మంది స్వాములు 17రోజులగా పాదయాత్రను దిగ్విజయంగా పూర్తి చేసి శబరిమలకు ముందుకు సాగుతున్నామన్నారు.

కార్పోరేటర్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సంజీవరెడ్డి నగర్, నవంబర్ 18, ప్రభాతవార్త : కార్పోరేటర్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం అమీర్‌పేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 400 మంది విద్యార్థులకు అగర్‌వాల్ సమాజ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ షూస్‌ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాఠశాలను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటిం చారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు విద్యాబోధన జరగాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ మన బస్తీ, బన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇందుకోసం రాష్ట్ర వాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం 7200 కోట్ల రూపాయలను కేటాయించారని పేర్కొన్నారు. మొదటి విడుతలో 33శాతం పాఠశాలలను ఎంపిక చేసి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అమీర్‌పేట్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు 90లక్షల రూపాయలను విడుదల చేయడం జరిగిందన్నారు. వీటితో పాఠశాల భవనం మరమ్మత్తులు, పెయింట్, టాయిలెట్స్ నిర్మాణం, విద్యుత్, త్రాగునీటి సౌకర్యం కల్పించడం, ఫర్నిచర్‌ను కొనుగోలు చేయడం వంటి అభివృద్ధి పనుల చేపడుతున్నట్లు వివరించారు. అనంతరం కనకదుర్గమ్మ

విద్యార్థులకు షూస్ పంపిణీ చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

దేవాలయంలో అగర్‌వాల్ సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్యూరిపైడ్ వాటర్ కూలర్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ నామన శేషు కుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధు, అగర్‌వాల్ సమాజ్ అధ్యక్షులు రితేష్ జగ్‌నాని, రాజ్‌కుమార్ అగర్‌వాల్, డిప్యూటి డిఇఓ యాదయ్య, సంజయ్, అనూప్ కేడియా, దినేష్ అగర్‌వాల్, కునాల్ అగర్‌వాల్, అంజనా జగ్‌నాని, తెరాస అధ్యక్షుడు హన్మంతరావు, గులాబ్‌సింగ్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి కృషి చేస్తా : రామక్రిష్ణ

2వ వార్డు సిబి.ఎన్.నగర్‌లో డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న రామక్రిష్ణ తదితరులు

కంటోన్మెంట్, నవంబర్ 18 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని సివిలియన్ నామినేటెడ్ ఎంబర్ జె.రామక్రిష్ణ తెలిపారు. శుక్రవారం 2వ వార్డు సిబి.ఎన్.నగర్‌లో 6.65 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న భూగర్భ డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్తీలో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బదులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎం.అశోక్, రవికుమార్, శ్యామ్, మహేశ్, ప్రశాంత్, లక్ష్మణ్, ప్రభు,శేఖర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి నిధులతో అభివృద్ధి

సమావేశంలో పాల్గొన్న నేతలు

సికింద్రాబాద్, నవంబర్ 18 ప్రభాతవార్త : వచ్చే ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజక వర్గాన్ని బీజేపీ కైవసం చేసుకోవడం ఖాయమని మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్ అన్నారు. బీజేపీ సికింద్రాబాద్ జిల్లా ముఖ్య నేతలు, డివిజన్‌ల అధ్యక్షులతో సీతాఫల్‌మండి మధురానగర్ కాలనీలో సమావేశం జరిపారు. పార్టీ భవిష్యత్ కార్యక్రమాలు, బూత్ కమిటీ ప్రక్షాళన, కొత్త ఓటర్లను నమోదు కార్యక్రమం, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పర్యటన వివరా లను చర్చించారు. ఈ కారక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని, ఇకముందు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నిధులతో అభివృద్ధి జరుపుతామని తెలి పారు. ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఇందుకోసం నేతలు, కార్యకర్తలు కలిసికట్టుగా నిరంతరం శ్రమించాలని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు రాచమల్ల కృష్ణ మూర్తి మాట్లాడుతూ జీహెచ్ఎంసీ ఎన్నికల్లో నేతలు, కార్యాకర్తలు ఎంతో ఉత్సాహంతో పని చేయడం వల్లే గతంలో ఎన్నడు లేనన్ని స్థానాలను సాధించామన్నారు. ఈ కార్యాక్రమంలో కనకట్ల హరి, నాగేశ్వర్‌రెడ్డి, ప్రభుగుప్త, రవీందర్, శంకర్, ప్రకాష్‌గౌడ్, వీరన్న, అంబాల రాజేశ్వర్‌రావు, శ్రీధర్‌రావులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా శ్రీనివాసుడి కల్యాణమహోత్సవం

చిక్కడపల్లి, నవంబరు 18 ప్రభాతవార్త: భక్తులు తిలకిస్తుండగా వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం టిఆర్ఎస్ నేత, రామ్‌నగర్ డివిజన్ టిఆర్ఎస్ పూర్వ అధ్యక్షుడు రేషం మల్లేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా రామ్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, టిఆర్ఎస్ రాష్ట్ర నేత వి.శ్రీనివాస్‌రెడ్డి హాజరై కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నేతలు సిరిగిరి శ్యామ్, రోహిత్‌కుమార్, మాజీ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి కుమారుడు నాయిని దేవేందర్‌రెడ్డి, సిరిగిరి కిరణ్, కార్తీక్‌యాదవ్, సత్యనారాయణ, సాయి, అరుణ్, వెంకటేశ్, గోపాల్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కళ్యాణోత్సవం పాల్గొన్న వారందరికి తీర్థప్రసాదాలను అందించారు.

నిరాశ్రయులకు ఎమ్మెల్యే పరామర్శ

బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద్

నిజాంపేట్, నవంబర్ 18 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి ఇందిరానగర్‌లో గురువారం సాయంత్రం జరిగిన అగ్నిప్రమాదంలో ఇండ్లు కోల్పోయిన నిరాశ్రయులను శుక్రవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి చుట్టుపక్కల ఉన్న 9 ఇండ్లలోకి మంటలు వ్యాపించాయని ఈ మంటల్లో ఇళ్ళన్ని పూర్తిగా దగ్ధమయ్యాయని ఎమ్మెల్యేకు తమ గోడును తెలియజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నిరాశ్రయులైన బాధితులకు తక్షణ సహాయంగా రెండు లక్షల రూపాయలు ప్రకటించారు. అంతేకాకుండా ప్రభుత్వం ద్వారా సహాయం అందించేందుకు కృషి చేస్తానని బాధితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మే యర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, డిప్యూటీమేయర్ ధన్‌రాజ్‌యాదవ్, కార్పొరేటర్ బాలాజీనాయక్ పాల్గొన్నారు.

తాగునీటి పైప్‌లైన్ పనులు ప్రారంభం

సికింద్రాబాద్, నవంబర్ 18 ప్రభాతవార్త : సీతాఫల్‌మండి డివిజన్ వారాసిగూడ బ్రాహ్మణబస్తీలో తాగునీటి పైప్‌లైన్ పనులను కార్పొరేటర్ సామలహేమ ప్రారంభించారు. రూ. 5లక్షలతో ఏర్పాటు చేస్తున్న పైప్‌లైన్ పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని కార్పొరేటర్ తెలిపారు. అనేక సంవత్సరాలుగా ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్న కలుషిత నీటి సరఫరా పైప్‌లైన్ ఏర్పాటుతో సమస్య పరిష్కారం అవుతుందని కార్పొరేటర్ సామలహేమ తెలిపారు. ఈ కార్యాక్రమంలో టీఆర్ఎస్ నేతలు టి. కుమార్, జాకీర్, జలమండలి సెక్షన్ అధికారి నవ్య పాల్గొన్నారు.

ప్రగతిభవన్ ముట్టడికి బిజెవైఎం యత్నం

హైదరాబాద్, నవంబర్ 18, ప్రభాతవార్త: బిజెవైఎం ప్రగతిభవన్ ముట్టడి ఉద్రిక్తతలకు దారితీసింది. ప్రగతిభవన్ ముట్టడికి బయలుదేరిన బిజెపి నేతలను బిజెపి కార్యాలయం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు, బిజెవైఎం కార్యకర్తలకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. అర్వింద్ ఇంటిపై దాడికి కవిత, కెటిఆర్ కారణమని..వారిపై కేసు నమోదు చేయాలని బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు భాను ప్రకాశ్ డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రంలో టిఆర్ఎస్ నేతలను తిరగన్వివ్వమన్నారు. ఎంపి అర్వింద్ ఇంటిపై టిఆర్ఎస్ కార్యకర్తలు దాడికి నిరసన ప్రగతిభన్ ముట్టడికి బిజెవైఎం పిలుపునిచ్చింది. ఆటు తెలంగాణ భవన్ వదనద కూడా భారీగా పోలీసులు మోహరించారు.

ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు : బిజెపి నాయకుడు గజ్జల యోగానంద్

రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 18, ప్రభాతవార్త : ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో జీవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఫౌండేషన్ చైర్మన్ గజ్జల యోగానంద్ పేర్కొన్నారు. జీవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిజాంపేట రోడ్, హైదర్‌నగర్, గణేష్‌నగర్, నందమూరి నగర్‌లలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చింది. ఈ సందర్భంగా యోగానంద్ పలుచోట్ల ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను సందర్శించి రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డివిజన్ అధ్యక్షులు నవీన్‌గౌడ్, జిల్లా ఏసీ మోర్చా అధికార ప్రతినిధి బాగాని శ్రీనివాస్ వైద్య శిబిరాలు సక్రమంగా జరిగేలా చేశారు. జీవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్స్ సహకారంతో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యోగానంద్ మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ జానకిరామరాజు, అసెంబ్లీ కో కన్వీనర్ మణిభూషణ్, కంటెస్టెడ్ కార్పోరేటర్ వెలగ శ్రీనివాస్, అసెంబ్లీ ఓబీసీ కన్వీనర్ శేషయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు, డివిజన్ ఉపాధ్యక్షులు ఎస్పీ నాయుడు, డివిజన్ కార్యదర్శి రామ్మోహన్‌రాజు, డివిజన్ కోశాధికారి బాలాజీ, ఎస్సీమోర్చా అధ్యక్షులు సిద్ది నర్సింగ్, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ అన్నపూర్ణ, డివిజన్ మైనార్టీ అధ్యక్షులు భాష నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో తెలుగు భాషోపాధ్యాయుల సమ్మేళనం

నాంపల్లి, నవంబరు 18 ప్రభాతవార్త : బొగ్గులకుంట, తిలక్‌రోడ్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో డిసెంబరు 25న హైదరాబాద్‌లో తెలంగాణ తెలుగు భాషోపాధ్యాయుల సమ్మేళనం జరుగనుంది. ఈ సమ్మేళనంలో వక్తలుగా, ప్రతినిధులుగా పాల్గొనగోరే తెలుగు ఉపాధ్యాయులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని పరిషత్తు కోరింది. పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, సారస్వత పరిషత్తు ఉపాధ్యక్షులు, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారిల పర్య వేక్షణలో తెలుగుభాష – వర్తమాన స్థితి, మన కర్తవ్యం ప్రధానాంశంగా సమ్మేళనం జరుగుతుంది. ఇందులో 1. తెలుగు భాషా బోధన ప్రస్తుత స్థితి-సమీక్ష; 2. మారిన పరిస్థితుల్లో బోధనలో కొత్త పద్ధ తులు; 3. విద్యార్థుల్లో సృజనాత్మక నైపుణ్యాలు-ఉపాధ్యాయుల చొరవ; 4. ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన చర్యలు-సమ్మేళన తీర్మానాలు పేరుతో నాలుగు విభాగాలుగా చర్చ సాగనుంది. వాటిని పరిశీలించి ఎంపికైన వారికి సమయం కేటాయించనున్నట్లు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య పేర్కొన్నారు.

విష వాయువుపై దర్యాప్తు చేపట్టాలి: ఎమ్మెల్యే జి.సాయన్న

అస్వస్థతకు గురైన విద్యార్థినీలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సాయన్న తదితరులు

కంటోన్మెంట్, నవంబర్18 ప్రభాతవార్త: మారేడ్‌పల్లి కస్తూర్బా గాంధీ జూనియర్ కళాశాలలో అస్వస్థతకు గురైన ఇంటర్ విద్యార్థినీలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. కళాశాలలో విషయ వాయువు వ్యాపించడానికి గల కారణాలు ఏమిటో సమగ్ర విచారణ జరుపాలని ఎమ్మెల్యే సాయన్న పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ల్యాబ్‌లో నుంచి ఏదైనా కెమికల్ కారణంతోనా, గ్యాస్‌తోనా, విష వాయువు వ్యాపించడానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరుపాలని పోలీసులకు ఎమ్మెల్యే సాయన్న, మెడికల్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ సూచించారు. విష వాయువు వ్యాపించడంలో కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం జరిగితే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, మెడికల్ అధికారులు డాక్టర్ వెంకటీ, డాక్టర్ ఎసాయి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే వివేకానంద్‌ను పూలమాలలతో సన్మానిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

జీడిమెట్ల, నవంబర్ 18 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివి జన్ పరిధిలో సుమారు రూ.15.95కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కెపి వివేకానంద్ శుక్రవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ, ఎన్టీఆర్‌నగర్, హెచ్ఏఎల్ కాలనీ ఈస్ట్, లాల్‌సాబ్‌గూడ తదితర ప్రాంతాలలో సీసీ రోడ్లు, శ్రీవెన్ ఎన్‌క్లేవ్‌లో నూతనంగా అ భివృద్ధి చేసిన పార్కు, చిత్తారమ్మ ఆలయం వద్ద రిటైనింగ్ వాల్‌ను ప్రారంభించారు. అనంతరం శ్రీరామ్‌నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న కమిటీహాల్, చంద్రగిరినగర్, హెచ్‌పీ గ్యాస్ గోదాం నుంచి బంధం చెరువు వరకు వర్షపునీటి నాలా నిర్మాణ పనులు, గాజులరామారంలో ఇండోర్ షటిల్‌కోర్టు, లాలాసాబ్‌గూడ నుంచి బాచుపల్లి వరకు బీటీ రోడ్డు, ఆర్‌కే లేవుట్, విష్ణుప్రియ ఎన్‌క్లేవ్ తదితర ప్రాంతాలలో చేపడుతున్న రోడ్డు, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ రూపాదేవి, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

తోకల శ్రీనివాస్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకో..

టీఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా

నార్సింగి, నవంబర్ 18 ప్రభాతవార్త : బీజేపీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి... నోరు అదుపులో పెట్టుకో.. లేదంటే తీవ్ర పరిణామాలు ఎదర్కోవాల్సి వస్తుందని గండిపేట మండల టీఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నార్సింగిలో ఏర్పాటు చేసిన టీఆర్ఎస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్న హ్యాట్రిక్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌పై అసత్య ఆరోపణలు చేయడం తగదని సూచించారు. రాజకీయంగా విమర్శించాలి కాని వ్యక్తిగతంగా దూషణలు చేస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. ఆర్టీఐ కింద సేకరించిన సమాచారం అంటూ కరపత్రాలు, హోర్డింగ్‌లలో తప్పుడు లెక్కలు చూపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలనుకోవడం సిగ్గుచేటన్నారు. బహిరంగ వేదికపై కూర్చొని ఎవరు ఎన్ని నిధులు ఖర్చు పెట్టారో? లెక్క తేల్చుకుందాం రా అని నర్సిహ్మా సవాల్ చేశారు. మూడేళ్ల కాలంలో ఒక్క గండిపేట్ మండలంలోనే రూ.300.కోట్లకు పైగా అభివృద్ధి పనులు జరిగితే కళ్ళకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. నోటిని అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, ఇష్టానుసారంగా మాట్లాడితే తగిన రీతిలో బుద్ధి చెబుతామని నర్సిహ్మా స్పష్టం చేశారు.

నిరుద్యోగ విద్యార్థినీ విద్యార్థులు ప్రేరణతో ఉద్యోగాలు సాధించుకోవాలి

తెలంగాణ అధికార భాషా సంఘం చైర్మన్ మంత్రి శ్రీదేవి

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీదేవి, గ్రంథాలయ పరిషత్ చైర్మన్ అయాచితం శ్రీధర్, చైర్‌పర్సన్ ప్రసన్న రామ్మూర్తి

చిక్కడపల్లి, నవంబరు 18 ప్రభాతవార్త: పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగ విద్యార్థినీ విద్యార్థులు ప్రేరణ తీసుకుని ఉద్యోగాలు సాధించాలని తెలంగాణ అధికార భాషా సంఘం అధ్యక్షురాలు మంత్రి శ్రీదేవి అన్నారు. శుక్రవారం అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయంలో జరుగుతున్న 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్, గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ప్రసన్న రామ్మూర్తి, కార్యదర్శి పి.పద్మజలతో కలిసి పాల్గొన్నారు. ప్రముఖ విద్యావేత్త, పోటీపరక్షల నిపుణురాలు, సివిల్స్ ఐఏఎస్ అకాడమి అధినేత్రి బాలలతచే విద్యార్థినీ విద్యార్థులు పోటీపరీక్షలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం గ్రేడ్-1 లైబ్రేరియన్ పద్మజ, చంద్రకళ, సుబ్బలక్ష్మి, మదన్మోహన్, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శాగంటి అయోద్య, కార్యదర్శి బొల్లం మహేందర్, పేర్షనర్స్ ఉద్యోగుల సంఘం అధినేత కొక్కుల దేవేందర్, కృష్ణారెడ్డి, గ్రంథాలయం ఉద్యోగులు అవినాష్‌రావు, సుకేశ్, మస్తాన్ సాహెబ్, వెంకటేశ్వర్‌రెడ్డి, రామ్మోహన్, వెంకటేశ్‌యాదవ్, కృష్ణారెడ్డి, వరప్రసాద్, నరేందర్, రామారావు, సూర్యప్రకాశ్, అనిత, మహేష్, ముత్యం, శ్రీకాంత్, బిపిన్, అమరావతి, ఉమామహేశ్వరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేటి దేశవ్యాప్త బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు ఎఐటియుసి మద్దతు

సైఫాబాద్, నవంబరు 18 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా ఆనేక బ్యాంకుల యాజమాన్యాలు యూనియన్‌లతోజరిగిన ఒప్పందాలను అమలు చేయకుండా ఇష్టారాజ్యంగా కార్మికులపై చేస్తున్న దాడికి వ్యతిరేకంగా ఎఐబిఇఎ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు ఈ నెల 19న ఒక్క రోజు

మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించండి

-సిసి రోడ్డు నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరు

నాగారం నవంబర్18,ప్రభాతవార్త :
నాగారం మున్సిపాలిటీ సమస్యలను దశలవారీగా పరిష్కరానికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సాధించి శనివారం ఎమ్మెల్సీ,మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు శంబీపూర్ రాజును చైర్మన్ చంద్రారెడ్డి కార్యాలయంలో కలిశారు.అనంతరం మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించి నిధులను కేటాయించమని కొరుతూ చైర్మన్, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి వినతపత్రం అందజేశారు.ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు స్పదించి వెంటనే సిసి రోడ్డు పనులకు 10లక్షల రూపాయలను మంజూరు చేశారు.నాగారం మున్సిపల్ అభివృద్ధి కొరకు బడ్జెట్ మంజూరు చేసినందుకు ప్రత్యేక దన్యావాదాలు తెలిపారు.

అర్హత సాధించిన కానిస్టేబుల్,ఎస్ఐకి అభ్యర్థులకు చేయూత

తలకొండపల్లి నవంబర్18,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రాపంచాయతీలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కానిస్టేబుల్ మరియు ఎస్ఐకి అర్హత సాధించిన 11మంది అభ్యర్థులకు రన్నింగ్ షూ,టి షర్ట్ అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...విద్య ,వైద్యం ఉపాధి లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ పని చేస్తుందని చెప్పారు.అదే విధంగా గ్రామ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,ఎస్సీ,బిసి వాడల్లో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని తెలిజేయడంతో పరిశీలిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,గ్రామపెద్దలు బాపురెడ్డి,డేవిడ్, రేణు రెడ్డి,మండల కృష్ణయ్య,శెట్టిరాజశేఖర్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, నూనె రాఘవేందర్,మ్యాక భరత్ రెడ్డి, బోయకిషన్, నరేందర్, శీను, శివ,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆర్థిక సహాయం అందజేస్తున్న టిఆర్ఎస్ నాయకులు

జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 18,(ప్రభాతవార్త):
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామానికి చెందిన ప్యాట చిన్న లక్ష్మయ్య గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ దహన సంస్కరణల నిమ్మిత్తం రూ. 20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ డబ్బులను గ్రామ టీఆర్ఎస్ కార్యకర్తలు లక్ష్మయ్య కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్మయ్య కుటుంబ సభ్యులకు అండగ ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బాల్‌రాజు, సత్యం, గౌస్, రాంచంద్రయ్య, శేఖర్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ సాయం

తలకొండపల్లి నవంబర్18, ప్రభాతవార్త : తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇశ్రాయపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్మిస్తున్న 27పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా శుక్రవారం నిరుపేద కుటుంబానికి చెందిన ఎద్దుల వెంకటయ్య ఇంటి స్లాబ్ కోసం జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా సీకులు,సిమెంట్ ,ఇసుక,కంకర తదితర సామాగ్రిని ఇప్పించారు.ఈ సందర్భంగా ఆ నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అజీజ్,నాయకులు గ్రామస్తులు ఆర్.రాజు,ఆర్.శ్రీశైలం,యాదయ్య,మహేష్,పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

విద్యార్థులకు వర్క్ బుక్స్ అందజేస్తున్న డీఈవో సుశీంద్రావు

షాబాద్, నవంబర్ 18, ప్రభాతవార్త :
విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను ఆధిరోహించాలని డీఈవో సుశీంద్రావు తెలిపారు. శుక్రవారం కస్తూర్బాగాంధీ పాఠశాలలో శిక్షణ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు వర్క్,ఆక్టివిటీ బుక్స్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత లక్ష్యాన్ని సాధించాలన్నారు. విద్యార్థులు న్యూస్ ఫేపర్, టెస్టుబుక్ స్పష్టంగా చదవాలన్నారు. విద్యార్థులకు బుక్స్ అందించిన శిక్షణ ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శంకర్‌రాథోడ్, శిక్షణ ఫౌండేషన్ మేనేజర్ కాశీనాథ్, రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, విద్యార్థులు ఉన్నారు.

హైకోర్టులో చిల్కూర్ పూజారి పిటిషన్ తిరస్కరణ

-కమిటీతోనే ఆలయం అభివృద్ధి గున్నాల వంశీయులు

మొయినాబాద్, నవంబర్ 18, ప్రభాతవార్త :
తెలంగాణలో మరో తిరుపతిగా పేరు పోందిన మొయినాబాద్ మండలంలోని చిల్కూర్ బాలాజీటెంపుల్ పూజారి సౌందర్యరాజన్ పిటిషన్ ను హైకోర్టు తిరస్కరించింది, కోన్ని సంవత్సరాలుగా చిల్కూర్ బాలాజి దేవస్థానం ఎండోన్‌మెంట్‌లో కేసు వివాదం నడుస్తుంది, జిల్లా కోర్టులో చిల్కూర్ బాలాజి దేవస్థానం ప్రధాన అర్చకులు సౌందర్యరాజన్ ఎండోన్‌మెంట్‌లో కలపాలని హైకోర్టులో పిటిషన్‌వేసారు, నవంబర్ 7వ తారీఖున ఈ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది, దినితో గత కోన్ని సంవత్సరాలుగా ఆలయ అభివృద్ధి కోసం కమిటి వేయాలని ప్రభుత్వాన్ని గున్నాల వంశీయులు నర్సింహరెడ్డి రామచెంద్రారెడ్డి, సుదాకర్ రెడ్డిలు కోరుతున్నారు, చిల్కూర్ దేవస్థానం డిప్యూటి కమిషనర్ ఎండోన్‌మెంట్‌లో పూర్తి వివరాలు తెలుసుకోని గున్నాల వంశీయులకు అనుకూల తీర్పు ఇచ్చారు, ఈ సందర్భంగా గున్నాల వంశీయులు మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధి చెందాలంటే గున్నాల వంశీయులు చైర్మెన్‌గా ఉంచి కమిటి వేయాలని కోరడంతో దేవస్థానం ప్రధాన అర్చకులు సౌందర్య రాజన్ జిల్లా కోర్టు, మరియు హైకోర్టులో వేసిన పిటిషన్‌లను కోర్టులు తిరస్కరించడంతో గున్నాల వంశీయుల మైన మాకు అనుకూల తీర్పు వచ్చిందన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే గున్నాల వంశీయులను చైర్మెన్‌గా నియమించి కమిటి వేయాలని ప్రభుత్వాన్ని కోరారు, కేవలం ఆలయ కమిటితోనే దేవస్థానం అభివృద్ధి చెందుతుందని తెలిపారు,

సర్పంచ్ ఎంపిటిసి ఎన్నికలలో ఓడినవారికి, పార్టీ కార్యకర్తలకు దళితబంధు

-యాచారంలో మాల సామాజిక వర్గానికి మొండి చేయి

యాచారం,నవంబర్18,ప్రభాతవార్త :
యాచారం మండలంలో 24 గ్రామపంచాయతీలకు 13 గ్రామాల నుండి 14 మంది అభ్యర్థులను మొదటి విడతలో ఎంపికచేశారు.అందులో 9 మందికి వాహనాలను,2 పాడి పరిశ్రమకు,3యూనిట్లు ఇతరులకు మంజురు చేశారు. యాచారం మడలంలో దళిత బందు అంటే కేవలం మాదిగలే ఉండరు అందులో మాలలు ఉంటారన్న విషయాన్ని ఎంపిక చేసిన వారికి తేయదేమోనని పలువురు బావిస్తున్నారు.14 యూనిట్లలో 12 యూనిట్లు మాదిగకు,2 యూనిట్లు మాలలకు ఇవ్వడం పై పలువురు మాల సంఘం నాయకులు,టిఆర్ఎస్ పార్టి సంబంధిత నాయకులు అన్ని తెలిసి గుస గుస లాడుతున్నారు. తప్పనోరు మేదపడం లేదని టిఆర్ఎస్ మాల కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే అసేంబ్లి ఎన్నికలలో మాదిగలే టిఆర్ఎస్ పార్టికి ఒట్లు వేస్తారేమోనని తాడో పేడో అప్పుడు తేల్చుకుందామని అసహనం వ్యక్తం చేస్తున్నారు. లబ్ధిపోందిన వారిలో కోందరు సర్పంచ్‌గా ఓడిపోయారు.మరికోందరు ఎంపిటిసిగా ఓడిపోయారు.అందులో ఇద్దరు ఉన్నత చదువులు చదివి రాజకియమే పరామపదిగా ఉన్నారు.కోందరు ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితులకు అనుచరలుగా ఉన్నారు.ఇద్దరు తెలంగాణ ఉద్యమ సమయంలో పనిచేసి ఉన్నారని పలువురు తెలియజేస్తున్నారు.అసలు దళిత బంధు ఎవ్వరికి ఇవ్వాలి,సంక్షేమ పథకాలకు ఎవ్వరు అర్హులు అవుతారని పలువురు ప్రశ్నిస్తున్నారు.ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులుగా ఉంటున్న వారికి దీర్ఘకాలిక ఉపాధి కల్పన కోసం ఉండాలి కాని,కేవలం టిఆర్ఎస్ పార్టిని కాపాడుకోవడం కోసం అన్నట్టే ఉండడం చాల బాదకరమని అంటున్నారు.నేడు రెండోవిడత దళిత బందు

దళితబంధు ప్రారంబోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే లబ్ధిదారులు పైల్

కోసం దళితులు టిఆర్ఎస్ పార్టి సర్పంచ్‌ల నాయకుల చూట్టు ప్రదక్షణలు చేస్తున్నారు.దింతో టిఆర్ఎస్ పార్టికి భజన చేసేవారు ఎక్కువైనారు.ఎక్కడ నాకు రాకుండా పోతుందో అన్ని చోట మోట నాయకులు నోరు మేదపలేక పోతున్నారు.పదిలక్షల రూపాయల నిధులలో అందులో కోందరికి వాటా పోతుందేమోనని అనుమానాలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.మొదటి రెండోవ విడత రాకున్నా చింతించ రాదని పార్టికోసం పనిచేసే వారికి తప్పక వస్తుందని అశా వాహు లను నాయకులు మభ్యపెడుతున్నారు.యూనిట్‌లో పదిలక్షలు ఇచ్చేబదులుగా యూట్ల సంఖ్య పెంచి ప్రతి యూనిట్‌కు 2లక్షల చోప్పున చెల్లిస్తే బాగుంటుందని పలువులు పెర్కోంటున్నారు.ఎస్సి కార్పోరేషన్ ఋణాల నిధులు దారి మళ్ళించి నేడు పార్టి పబ్బం గడపడం కోసం దళిత బంధు తేరపైకి తీసుకవచ్చారని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా శైలజ మధుగౌడ్ వివాహ వార్షికోత్సవం

-శ్రీమల్లికార్జున స్వామి దేవాస్థానంలో ప్రత్యేక పూజలు -శుభాకాంక్షలు తెలిపిన పలువురు అభిమానులు నాయకులు

నాగారం నవంబర్18,ప్రభాతవార్త :
అవధులులేని ప్రేమానురాగలతో మీ జీవితం నలుగురికి ఆదర్శప్రాయంగా నిలవాలని నాగారం మున్సిపల్ 7వ.వార్డు కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులు గౌడ్ అన్నారు.శుక్రవారం స్థానిక కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో 7వ.వార్డు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుండు శైలజ మధుగౌడ్ వివాహ వార్షికోత్సవం శ్రీ శైలం మల్లికార్జున స్వామి సన్నిధిలో ఘనంగా జరిగింది.దేవుని దయవలన పెద్దల ఆశీస్సులతో 18 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకొని 19వ. సంవత్సరంలో అడుగుపెట్టిన శుభ సందర్భంగా పలువురు అభిమానులు నాయకులు రక్త సంబంధులు మధు గౌడ్ సంసార సాగరంలో భవిష్యత్తు జీవితమంత బంగారుమాయం కావాలన్నారు.సుఖసంతోషములతో ఆయురారోగ్యాలతోను ఉండాలని శ్రీమల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కోటేశ్వర్ రెడ్డి,జైపాల్ రెడ్డి,మండల్ శ్రీనివాస్,పాపా నాయక్,యాదగిరి,రక్త సంబంధాలు యాదగిరి, సుజాత,శ్రీనివాస్,ఉపేంద్ర,పాల్గొన్నారు.

రేస్‌కు ..రెడీ

-ఫార్ములా -ఈరేసుకు ముస్తాబైన నగరం

-ఎన్టీఆర్ గార్డెన్ చుట్టూ ఏర్పాట్లు పూర్తి

-నేటి మధ్యాహ్నం 3.10గటలలకు ప్రారంభం

హైదరాబాద్, నవంబర్ 18,ప్రభాతవార్త:
ప్రతిష్టాతనమక ఫార్ములా ఈరేస్ పోటీలకు హైదరాబాద్ సిద్ధమైంది. ఫిబ్రవరిలో జరిగే ఈపోటీల కోసం 35వేలమంది ఒకేసారి వీక్షించే విధంగా ముస్తాబవుతుంది. గంటకు 300కిలోమీటర్ల వేగంతో ఫార్ములా ఈకార్లు దూసుకెళ్లేందుకు వీలుగా ట్రాక్‌లు సిద్ధం చేశారు. దీంతో శనివారం మధ్యాహ్నం 3.10గంటలకు తొలిరేస్ జరగనుంది. ఇండియన్ రేసింగ్ లీగ్ (ఐఆర్ఎల్)లో భాగంగా హైదరాబాద్ స్ట్రీట్ సర్కూట్..మోటార్ స్పోర్ట్స్ అభిమానుల్ని ఉర్రూతలూగించేందుకు సిద్ధమైంది. ఆరుజట్లు 24మంది డ్రైవర్లు పాల్గొనే రేసింగ్ నాలుగు రౌండ్ల పాటు సాగుతుంది.. మొదటి రౌండ్ 19,20 తేదీలో.. డిసెంబర్ 10,11 తేదీల్లో నాలుగో రౌండ్ రేసులకు హైదరాబాద్ వేదికగా నిలవనుంది. ఈనెల 25-27, డిసెంబర్ 2-4 వరకు వరుసగా రెండు, మూడు రౌండ్ రేసులకుచెన్నై ఆతిథ్యం ఇవ్వనుంది. ఆరుజట్లలో మొత్తం నలుగురు చొప్పున డ్రైవర్లు ఉంటారు. ప్రతి జట్టులో ఒక మహిళా డ్రైవర్ ఉంటుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో మొట్టమొదటి ఎఫ్ఐఏ ఫార్ములా ఇరేసు హైదారాబాద్‌లో జరగనున్న నేపథ్యంలో తాజాసర్కుట్ ట్రయల్‌రన్‌లా పనిచేయనుంది. ప్రతి రౌండ్‌లో రెండు స్ప్రింట్, ఒక ఫ్యూచర్ రేసు ఉంటాయి. శనివారం జరిగే మొదటి స్ప్రింట్ రేసు ఆదివారం నాటి స్ప్రింట్‌కు పోల్ పొజిషన్ నిర్ణయిస్తుంది. స్ప్రింట్ రేసులో ఒక్కో ట్టు నుంచి రెండుకార్లు పోటీలో నిలుస్తాయి. మొత్తం 12కార్లు ట్రాక్‌పై పరుగులు తీస్తాయి. ప్రతి కారులో ఒక డ్రైవర్ ఉంటారు. 20 నిమిషాల్లో ఒక రేసు ముగుస్తుంది. ఈనిర్ణీత సమయంలో పూర్తిచేసిన ల్యాప్‌ల సంఖ్య అధారంగా ఆయన జట్లకు పాయింట్లు కేటాయిస్తారు. మరుసటిరోజు (ఆదివారం) ఫ్యూచర్ రేస్ జరుగుతుంది. ఒక్కో కారులో ఇద్దరు డ్రైవర్లు చొప్పున 12కార్లు రేసులో బరిలో ఉంటాయి. మధ్యలో డ్రైవర్ మారేందుకు అవకాశం ఉంటుంది.

ఈరేసు నిడివి 40 నిమిషాలు. హై దరాబాద్, చెన్నైలలో నాలుగు రౌండ్ల అనంతరం అత్యధిక పాయింట్లు సాధించిన జట్టును విజేతగా ప్రకటిస్తారు. చెన్నైలో 3.7కిమీ ట్రాక్ ఉండగా, హైదరాబాద్‌లో 2.7 కిమీ ట్రాక్‌ను సిద్ధం చేశారు.

ఘనంగా కళా ఉత్సవాలు

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 18 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని వెలుగు పాఠశాలలో శుక్రవారం మెదక్, హవేళిఘనపూర్ మండల స్థాయి కళా ఉత్సవాలను జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న కళలను వెలికి తీయడానికి కళా ఉత్సవాలు చాలా ఉపయోగపడతాయన్నారు. పలు పాఠ శాలల నుండి వంద మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని అద్భుత ప్రదర్శనలు ప్రదర్శించారు. మండల స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ నెల 22, 23, 24 తేదీలలో మెదక్‌లోని వెలుగు పాఠ శాలలో జిల్లా స్థాయి కళా ఉత్సవాల్లో ప్రదర్శనలు నిర్వహించడం జరుగు తుందని, విజేతలు రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి కళా ఉత్సవాల్లో పాల్గొనాలని తెలిపారు. న్యాయ నిర్ణేతలుగా స్వప్న, రవిలు వ్యవహరించారు. ఈ కార్య క్రమంలో మండల విద్యాధికారి నీలకంఠం, సెక్టోరియల్ అధికారి సుభాష్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఎల్. మల్లారెడ్డి, సదన్‌కుమార్, స్టెల్లా, దేవుడా, సీఆర్‌పీ ఉమా కుమారి తదితరులు పాల్గొన్నారు.

కెజిబివి ఉపాధ్యాయ కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలి

కొల్చారం, నవంబర్18 ప్రభాతవార్త: సమాన పనికి సమాన వేతనం చెల్లించి, కాంట్రాక్ట్ వ్యవస్థ రద్దు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగయ్య, రాష్ట్ర ఆడిట్‌కమిటీ కన్వీనర్ కె.యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొల్చారంలోని కస్తూరిబా విద్యాలయం ముందు ఉపాధ్యాయ నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందిరి ఉద్యోగుల మాదిరిగా హెల్త్ కార్డులు ఇవ్వాలని, రాత్రి విధుల్లో నుండి మిన హాయించాలన్నారు. విద్యార్థులందరికీ ట్రంక్ బాక్స్‌లు, బెడ్ షీట్లు సమ కూర్చాలని, పార్ట్‌టైమ్ ఉద్యోగులను ఫుల్‌టైమ్ ఉద్యోగులుగా గుర్తించి వెతనాన్ని పెంచాలనే తదితర 20 డిమాండ్లతో టీపీటీఎఫ న రాష్ట్రవ్యాప్తంగా మూడంచెల ధర్నా కార్యక్రమాన్ని తలపెట్టిందన్నారు. ఈ నెల 26న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా ఉంటుందని, డిసెంబర్ 3న డైరెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా ఉంటుందని తెలిపారు. అధిక సంఖ్య లో కేజీబీవీ ఉపాధ్యాయులు పాలొనగని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల కార్యదర్శి సుబ్బారావు, బాధ్యులు యాదగిరి, రాజు, శ్రీకాంత్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, కొమ్మ శ్రీనివాస్, కేజీబీవీ సిబ్బంది శ్వేతా, స్వప్న, లింగమణి, స్వప్న రాణి, వినోద, లక్ష్మీ, రీనా, చంద్రకళ, దేవి, రాజ్యలక్ష్మీ, సాలీబు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల్లో నాగరికత కథనం వివరించనుంది

నాగారం నవంబర్18,ప్రభాతవార్త : సుప్రసిద్ధమైన మరియు అత్యంత గౌరవనీయమైన లాజిస్టిక్స్ మరియు సప్లై చైన్ వ్యవస్థాపకురాలు భైరవి జానీ తన మొదటి పుస్తకం హైవే టు స్వదేస్ రీడిస్కవరింగ్ ఇండియాన్ సూపర్ పవర్స్ పై చర్చించేందుకు హైదరాబాద్‌కు చేరుకున్నారు.అట్టడుగు స్థాయి నుంచి చేసిన పరిశోధనతో భారతదేశపు నాగరికత కథనంపై దృష్టి సారించే భారతీయుల 12 సహజసిద్ధమైన సూపర్ పవర్స్‌ను భైరవి తన వివరణలతో ఈ పుస్తకాన్ని రచించారు.దేశంలో అన్ని ప్రాంతాలకు చెందిన ప్రతి రోజు భారతీయుల గళానికి ఈ పుస్తకం స్వరాన్ని అందిస్తుంది. హార్పర్‌కాలిన్స్ పబ్లిషర్స్ ఇండియా ప్రచురించిన హైవేటు స్వదేస్ అన్ని ప్రముఖ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారాలు పుస్తక దుఖాణాలలో అందుబాటులో ఉంది. భైరవి మాట్లాడుతూ...ఇది దేశంలో ప్రముఖ ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థకు మార్గదర్శకత్వం వహించింది.ఇది తెలంగాణ ప్రజల విజ్ఞాన శక్తిని ,వ్యాపార శక్తిని సూచిస్తోంది. తద్వారా పరివర్తనాత్మక మార్పును మార్గదర్శనం చేసేందుకు స్టార్టప్‌లు,కార్పొరేషన్లు, ప్రభుత్వాలు,విద్యాసంస్థలు,పెట్టుబడిదారులను సమన్వయం చేస్తోందని వివరించారు.

ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలి : మంత్రి హరీష్‌రావు

నంగునూర్, నవంబర్ 18, ప్రభాతవార్త: ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. శుక్రవారం పాలమాకుల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా యాసంగి కమీషన్ ఎంతమేర వచ్చిందని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కౌలురైతులకు ఆధార్ లింక్ వేలిముద్రలో ఉత్పన్న మవుతున్న సాంకేతిక సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి డిఆర్డీఎ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీశ్రేణులు శ్రీకాంత్‌రెడ్డి, సోమిరెడ్డి, రాగుల సారయ్య, కుమార్, పరమేశ్వర్, అంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, గంగవ్వ, ఉమా ఉన్నారు.

మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

తొగుట, నవంబర్ 18 ప్రభాతవార్త : ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఈనెల 21న ఘనంగా నిర్వహించాలని ముదిరాజ్ మహా సభల అధ్యక్షుడు, ఎమ్మెల్సీ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ అదేశాల మేరకు రాష్ట్ర నాయకులు దామి గారి కనకయ్య, ముదిరాజ్ జర్నలిస్టు జిల్లా కార్య దర్శి ఉల్లెంగల సాయికుమార్, ముదిరాజ్ మండల అధ్యక్షుడు అకారం సత్తయ్య ఆధ్వర్యంలో శుక్రవారం తోగుట పెద్దమ్మ దేవాలయంలో వాల్ పోస్టర్ ను అవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ గ్రామన ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహా సభల అవిర్భావ దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ జెండాలను అవిష్కరించాలని పిలుపునిచ్చారు. సాయంత్రం 4 గంటలకు హైదారాబాద్‌లోని రవీంద్రభారతిలో మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ముదిరాజ్‌లు పెద్దసంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. కార్యక్రమంలో కొత్తపల్లి సత్తయ్య, బొద్దనం కనకయ్య, చిక్కుడు బాలమల్లు, బోయిని కనకయ్య, వలపు నారాయణ, చిక్కుడు గోపాల్, కొంగరి మహేష్, బర్రెంకల స్వామి, బాలరాజు, జంగిటి బిక్షపతి, గణేష్, పిట్ల వెంకటేష్, నగేష్, చిక్కుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జిగా వెంకటేశ్వర్‌రావు

బెజ్జంకి, నవంబర్ 18, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జిగా మండల కేంద్రానికి చెందిన దోనె వెంకటేశ్వర రావును నియమించినట్లు ఆ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షుడు పత్తెం నవీన్ శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా దోనె వెంకటేశ్వరరావు మాట్లా డుతూ పార్టీక అందిస్తున్న సేవలను గుర్తించి నా పై నమ్మకంతో రెండోసారి నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జిగా బాధ్యతలను కేటాయించార న్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మరోసారి పదవి అప్పగించి పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు నాసా కిట్ల పంపిణీ

హుస్నాబాద్, నవంబరు 18,ప్రభాతవార్త : పట్టణంలోని శ్రీచైతన్య పాఠ శాల విద్యార్థులకు శుక్రవారం ఎసిపి వాసాల సతీష్ నేషనల్ ఎరోనాటిక్స్ స్పేస్ అడ్మిన్‌స్టేషన్(నాసా) కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం విద్యార్థులు నాసా ప్రాజెక్టులో అద్భుత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రాచైతన్య విద్యాసంస్థల చైర్మెన్ మల్లెంపాటి శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య,డిజిఎం లక్ష్మన్‌రావు, పాల్గొన్నారు.

టిఆర్ఎస్ గుండా రాజకీయం మానుకోవాలి

దిష్మీ బోమ్మ దగ్ధం చేస్తున్న దృశ్యం

మర్పల్లి నవంబర్ 18 ప్రభాతవార్త:
టిఆర్ఎస్ గుండా రాజకీయం మానుకోవాలని భౌతికదాడులకు దిగితే చూస్తు ఉరుకోం అని మండల బీజేపి అధ్యక్షులు మల్లేష్ అన్నారు.ఎం.పి ఆరవింద్ ఇంటిపై దాడిని నిరసిస్తూ బీజేపి కార్యకర్తలు మండలంలో ర్యాలీ నిర్వహించి దిష్మీ బోమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అధికార పార్టీ ఆగడాలు పెరిగిపోతూన్నయని ప్రతిపక్ష పార్టీలపై దాడులు చేయడం పద్ధతి కాదు అని మళ్ళి ఈ లాంటి సంఘటనలు జరిగితే ఊరుకోం అని వారు హేచ్చరించారు.ఈ కార్యక్రమంలో సమేశ్‌రెడ్డి,బాలరాం, మధు,మధుకర్‌రెడ్డి, శివ,శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ

తుర్కపల్లి అంగన్‌వాడి కేంద్రంలో పిల్లలకు ఫౌష్టికాహారం అందజేసిన హెచ్‌బిఎల్ వారి దృశ్యం

శామీర్‌పేట, నవంబరు 18, ప్రభాతవార్త
తుర్కపల్లిలోని అంగన్‌వాడి కేంద్రంలో పిల్లలకు హెచ్‌బిఎల్ పవర్ సిస్టమ్ లిమిటెడ్ వారు ఫౌష్టికాహారంను అందజేశారు. బాలలదినోత్సవాన్ని పురస్కరించుకుని వారు ఫౌష్టికాహారంను అందజేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లిలోని అంగన్‌వాడి కేంద్రంలో పిల్లలకు ఫౌష్టికాహారంను అందజేశారు. ఈ సందర్భంగ హెచ్‌బిఎల్ సిఎస్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఏపి, తెలంగాణలో 100అంగన్‌వాడి కేంద్రాలకు ఫౌష్టికాహారంను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీందర్‌రెడ్డి, గ్రామ వార్డుసభ్యులు, అంగన్‌వాడి టీచర్లు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ నియోజకవర్గంలో బిజెపి విజయం ఖాయం : బిజెపి

సికింద్రాబాద్, నవంవర్ 18 ప్రభాతవార్తః వచ్చే ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని బీజేపీ కైవసం చేసుకోవడం ఖాయమని మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్ అన్నారు. బీజేపీ సికింద్రాబాద్

ఒకే తరగతి గదిలో విద్యాభోదనలు

-ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

-సరిపడా ఉపాధ్యాయులను భర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి

మాట్లాడుతున్న ఎస్ఎంసి చైర్మెన్, గ్రామస్థులు

పెద్దేముల్, నవంబరు 18, ప్రభాతవార్త:
ఒకే తరగతి గదిలో విద్యాభోధనలు నిర్వహించడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎంసి చైర్మెన్ వెంకటేష్ అన్నారు. పెద్దేముల్ మండలంలోని గొటపల్లి ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5వ తరగతుల వరకు 58 మంది విద్యార్థులకు గాను ప్రధానోపాధ్యాయుడు, ఒక ఉపాధ్యాయుడు మాత్రమే విద్యాభోధనలు జరుపుతున్నారు. ప్రస్తుతం ఒకరు మెడికల్ లీవ్‌లో ఉన్నందున ఒక ఉపాధ్యాయుడుఒకే తరగతి గదిలో విద్యాభోధనలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు అర్థం కాలేక ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎంసి చైర్మెన్ వెంకటేష్, వార్డు మెంబర్ మైసని వెంకటేష్, గ్రామస్థులు శ్రైశైలం, తలారి గోరెప్ప, హరిజన్ నర్సిములు, సాయులు, ఫయాజ్, ఇస్మాయిల్ తదితరులు చెబుతున్నారు. గతంలో ముగ్గురు ఉపాధ్యాయులు పనిచేసే వారని, వారిలో ఒకరిని డిప్యుటేషన్‌పై ఆత్కూర్ పాఠశాలకు పంపించినట్లు చెప్పారు. విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని సరిపడా ఉపాధ్యాయులను భర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మెథడిస్ట్ జాతరలో అన్నదానం

దారూర్ మెథడిస్ట్ జాతరలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వడ్ల నందు

కోట్‌పల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త;
ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెథడిస్ట్ 100వ జాతర సందర్భంగా దారూర్ సమీపంలో జరుగుతున్న మెథడిస్ట్ జాతరలో వడ్ల నందు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ జాతరకు తెలంగాణతో పాటు మహారాష్ట్ర కర్ణాటక తదితర ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు విచ్చేస్తుంటారు.ఇక్కడ వచ్చిన వారికి అన్నదానం నిర్వహించడం ద్వారా ఎంతో తృప్తి కలుగుతుందని ఫౌండేషన్ చైర్మన్ వడ్ల నందు తెలిపారు. భక్తులకు కనీస సౌకర్యంతో పాటు అన్నదానం ఎంతో ముఖ్యమైనదని ఆయన అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో కొండాపూర్ కలాం సర్పంచ్ పరమేష్ సభ్యులు విజయ్ పాల్గొన్నారు.

పేదలకు అండగా సిఎం సహాయ నిధి

ఎల్ఓసీ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

కొడంగల్,నవంబర్ 18ప్రభాతవార్త
ఆపదలో అత్యవసర సమయాల్లో కార్పోరేట్ ఆసుపత్రులో ఖరీదైన వైద్య అందించేందుకు సీఎం సహాయ నిధి పేదలకు అండగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.కొడంగల్ మున్సిపాలిటీ రిధిలోని గాంధీనగర్ కాలనీకి చెందిన కె.బాలప్పకు వైద్య చికిత్సల నిమిత్తం మంజూరైన రూ.80వేల ఎల్ఓసీ చెక్కును శుక్రవారం హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే స్వగృహంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలుస్తున్నారని,అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరిస్తు ఎల్ఓసీ అందజేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌రావుయాదవ్,టీఆర్ఎస్ నాయకులు బాకారం అరుణ్‌కుమార్,నెల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

రేవంత్‌రెడ్డిని కలిసిన డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి చెన్నయ్య

షాబాద్, నవంబర్ 18, ప్రభాతవార్త :
కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి చెన్నయ్య తెలిపారు. హైదరాబాద్‌లో శుక్రవారం టీపీసీసీ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డితో కలిసి ఆయన టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసి షాబాద్ మండలం ముద్దెంగూడ ఎంపీటీసీ పరిధి గ్రామాలకు ఎంపీ నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. టీఆర్ఎస్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతామన్నారు. కాంగ్రెస పార్టీ హయంలోనే దేశం, రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రజలు ఎప్పుడు మద్దతుగా నిలుస్తారన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

ఎల్‌వోసీ చెక్కును అందించిన ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

కొడంగల్ రూరల్, నవంబరు 18 (ప్రభాతవార్త)ః
రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల వైద్యం కోసం అందిస్తున్న సీఎం సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అందించారు. కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన కే.బాలప్పకు మంజూరైన రూ. 80 వేల ఎల్‌వోసీ చెక్కును శుక్రవారం హైదరాబాద్‌లో తన నివాసంలో అందించారు. నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న సీఎం సహాయ నిధి అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే

అనంత"గిరి" ప్రదక్షిణకు తరలివచ్చిన భక్తజనం

-పర్యావరణం, ఆధ్యాత్మికత కాపాడేందుకు గిరి ప్రదక్షిణం -గిరి ప్రదక్షిణలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునితారెడ్డి

అనంతగిరి గిరి ప్రదక్షిణలో పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

గిరిప్రదక్షిణలో హిందూజన శక్తి నాయకులు, బీజేపీ నాయకులు

వికారాబాద్, నవంబర్ 18, ప్రభాతవార్త:
పర్యావరణం, ఆద్యాత్మికతను కాపాడేందుకు అనంతగిరి ప్రదక్షిణం ఎంతగానో దోహదపడుతుందని, ఇలాంటి కార్యక్రమాలు ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి భాధ్యత అని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పి.సునీతారెడ్డి అన్నారు. హిందూ జనశక్తి ఆధ్వర్యంలో శుక్రవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని అనంత గిరి కొండల చుట్టూ అనంతగిరి "గిరి" ప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ గిరి ప్రదిక్షణ కు చుట్టూర ప్రాంతాల ప్రజలు, భక్తులు భారీగా తరలి వచ్చారు. ఈ పాదయాత్ర వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ భవాని మాత ఆలయం నుండి ప్రారంభమై వికారాబాద్ అనంతగిరి కొండల చుట్టు ఉన్న గోదు మగూడ, జైదుపపల్లి, కెరెల్లి, బుగ్గరామలింగేమేశ్వర ఆలయం, అనంతగిరి ఆలయం వరకు దాదాపు 25 కిలో మీటర్ల పాదయాత్ర కొనసాగింది.

ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఆద్యాత్మి కతతో పాటు పర్యావరణాన్ని కాపాడే ఉద్దేశంతో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని హిందూ జనశక్తి చేపట్టడం స్వాగతించాల్సిన విషయమని అన్నారు. ఈ సందర్భంగా హిందూ జనశక్తి వ్యవస్థాపక అధ్యక్షులు లలిత్‌కుమార్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం పాదయాత్రకు వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తుందని అన్నారు. ఈ ఆధ్యాత్మిక పాదయాత్ర వల్ల ప్రతి ఒక్కరిలో కొత్త పరివర్తన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చంద్రశేఖర్ ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, డాక్టర్ మెతుకు ఆనంద్, మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల, హిందు జనశక్తి రాష్ట్ర అధ్యక్షులు కె. శ్రీనివాస్‌యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు సదానంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అబివృద్ధికి ప్రత్యేక నిధులు : ఎమ్మెల్యే ఆనంద్

మర్పల్లి నవంబర్ 18 ప్రభాతవార్త:
గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక బద్ధకంగా నిధులు మంజూరి చేయడం జరుగుతుందని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. మర్పల్లి మండలంలోని బిల్కల్ గ్రామంలో శుక్రవారం నీతో నేను కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ ఎంపిటీసీ అధికారులతో కలిసి గ్రామంలోని వీధులను పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో పాడుబడిన బావులు పూడ్చివేయాలన్నారు.పారిశుధ్యం పాటించాలన్నారు. ప్రతి మంగళవారం పశువుల డాక్టర్ తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు. గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో గ్రామాలు అభివృద్ధి చెందాయని గ్రామాల అభివృద్ధితో పాటు పలు సంక్షేమ పథకాలని అమలు చేసిన ఘనత టి.ఆర్.ఎస్ ప్రభుత్వందే అన్నారు.గ్రామాలలోని సమస్యలు తెలుసుకుని ఒక్కొక్కటిగా పరిష్కరిండం కోసమే "నీతో నేను" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. గ్రామంలో గ్రామ ప్రజలను సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమలలో పలువురు నాయకులు పలు శాఖల అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనంద్

పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో విద్యార్థుల నిరసన కార్యక్రమం

కొడంగల్,నవంబర్ 18ప్రభాతవార్త
పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లు,ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తు శుక్రవారం పాలమూరు యూనివర్శిటి బీసీ విద్యార్థి సంఘం అధ్వర్యంలో కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో ప్లేకార్డులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం యూనివర్శిటీ అధ్యక్షులు పులిందర్‌గౌడ్ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం గత 3 సంవత్సరాలుగా స్కాలర్‌షిప్‌లు,ఫీజు రియంబర్స్‌మెంట్‌లు విడుదల చేయకుండా నిరుపేద విద్యార్థుల చదువుల పట్ల తీవ్ర వివక్షత చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా 7లక్షల20వేల మంది విద్యార్థులకు సంబందించి రూ.3200 కోట్లు స్కాలర్‌షిప్‌లు,ఫీజు రియంబర్స్‌మెంట్ గత 3 ఏళ్ళుగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు.ప్రైవేట్ కళాశాల్లో చదువుతున్న పేద విద్యార్థులకు రియంబర్స్‌మెంట్ అందకా మద్యలోనే చదువులు ఆపేయడం జరుగుతుందన్నారు.మరికొందరు పరీక్షల సమయంలో మెమోల జారీ సమయంలో విద్యార్థులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.విద్యార్థుల ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.త్వరలోనే పెండింగ్ నిధులను విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఉద్యమాలను కొనసాగిస్తారని హెచ్చరించారు.కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు రాఘవేందర్,విద్యార్థులు అనిల్,మహేష్, శివ,వేణుప్రసాద్, అబ్దుల్,శివానంద్,అరుణ,శాలిని,మంగిభాయి తదితరులు పాల్గొన్నారు.

-పాలమూరు యునివర్శిటి అధ్యక్షులు పులిందర్‌గౌడ్

అయ్యప్ప స్వాములకు అన్నదానం

షాద్‌నగర్, నవంబర్ 18, (ప్రభాతవార్త) :
షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని శ్రీ గీతా శివమారుతి అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వాముల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని గురుస్వామి సతీష్‌నాయర్ సమాక్షంలో కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్ శుక్రవారం ప్రారంభించారు. సుమారు 48 రోజుల పాటు ప్రతినిత్యం అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గురుస్వామి సతీష్‌నాయర్ అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ నరేందర్ తదితరులతో కలిసి గురుస్వామి సతీష్‌నాయర్ వద్ద ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ రవీందర్‌యాదవ్ మాట్లాడుతూ... దానాలన్నింటిలోకి అన్నదానం చాలా గొప్పదని, అన్నదానం చేస్తే సకల దోషాలు తొలగిపోతాయని ఆయన పేర్కొన్నారు. ఏ దానం చేసిన ఇంకా కావాలి అంటారు కాని అన్నదానం చేస్తే కడుపులో పట్టేంతా తిని ఇక చాలు అని తృప్తిగా లేస్తారని ఆయన అన్నారు. సాధ్యమైనంత వరకు ప్రతి ఒక్కరు అన్నదానంలో భాగస్వాములు కావాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మొదటి రోజు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ఉత్తరాసిపల్లి గ్రామానికి చెందిన వెంకట్‌రెడ్డి తన వంతు సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ చైర్మన్ విశ్వం, కౌన్సిలర్ వెంకట్రాంరెడ్డి, దండు శరత్‌బాబు, వేణుగోపాల్, స్వామి రాయల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



గురుస్వామి వద్ద ఆశీర్వాదం తీసుకుంటున్న ఎంపీపీ, తదితరులు

గ్రంథాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

-అలియాబాద్ సర్పంచ్ కుమార్ యాదవ్

అలియాబాద్‌లో ఉన్న గ్రామపంచాయతీ గ్రంథాలయ భవనం శిథిలావస్థలో ఉన్నందున నిధులు మంజూరు చేయాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ దర్గా దయాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేసిన గ్రామ సర్పంచు జి.కుమార్‌యాదవ్, తదితరులు

శామీర్‌పేట, నవంబరు 18, ప్రభాతవార్త
అలియాబాద్ గ్రామ పంచాయతీకి సంబంధించిన గ్రంథాలయ భవనం శిథిలావస్థలో ఉన్నందున పక్కా భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్‌రెడ్డికి అలియాబాద్ గ్రామ సర్పంచు జి.కుమార్‌యాదవ్, పలువురు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామం నుంచి గ్రామ సర్పంచు జి.కుమార్‌యాదవ్ తో పాటు పలువురు నాయకులు ఆయనను కలిసి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. ప్రస్తుత గ్రంథాలయ భవనం గదిశిథిలావస్థలో ఉన్నందున పుస్తకాలు వర్షాలు కురిస్తే తడిసి పోతున్నట్లు, పాఠకులు కూడ గ్రంథాలయంలో చదువుకోలేని పరిస్థితి దాపురించిందన్నారు. ఆ గ్రంథాలయ భవనం స్థలంలో నూతనంగ గ్రంథాలయ భవన నిర్మాణంకు 50లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ దర్గా దయాకర్‌రెడ్డిని కోరినట్లు గ్రామ సర్పంచు జి.కుమార్‌యాదవ్ తెలిపారు. ఆయనతో పాటు గ్రామ ఉపసర్పంచు ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మీడియాపై పెదవి విరుస్తున్న జనం

-తప్పతాగి తన్నుకొని పోలీస్ స్టేషన్‌లను ఆశ్రయిస్తున్న వైనం

-దిగజారుతున్న మీడియా విలువలు

-సోషల్ మీడియాలో విలేకర్ల తీరుపై చక్కర్లు కొడుతున్న పోస్ట్

యాలాల నవంబరు 18,ప్రభాతవార్త :
మీడియా అంటే ప్రజల పక్షాన ఉంటూ ప్రభుత్వానికి ప్రజలకు మద్య వారధిగా వ్యవహరించాలి.ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రజా గొంతుక కావాలి.మెరుగైన సమాజ నిర్మాణంలో కీలక భూమికను పోషించాలి.ఆ తరహాలోనే పత్రికలు,ఎలక్ట్రానిక్ మీడియాల యాజమాన్యాలు కృషి చేస్తున్న క్రమంలో ఆయా సంస్థల్లో పని చేస్తున్న కొంతమంది యాలాల రిపోర్టర్లు అందుకు భిన్నంగా పని చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.సమాజంలో మార్గదర్శకంగా వ్యవహరించాల్సిన రిపోర్టర్లు మీడియాను అడ్డం పెట్టుకొని బ్లాక్‌మేయర్‌లుగా,పోలీస్ స్టేషన్‌లలో పైరవీకారులుగా,అర్థరాత్రులురోడ్లపై రోడ్ మాస్టర్‌లుగా వ్యవహరించి పత్రిక విలువలను అద:పాతాళానికి చేరవేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇంకొందరైతే తప్పతాగి తన్నుకొని పోలీస్ స్టేషన్‌లను ఆశ్రయిస్తున్న సంఘటనలు వెలుగు చూశాయి..ఇప్పుడు ఈ విషయమే సోషల్ మీడియాలో తెగ చెక్కర్లు కొడుతోంది.యాలాల మండలానికి చేందిన ఓ జాతీయ పార్టీ మండల అధ్యక్షుడు శుక్రవారం యాలాల మండలలానికి చెందిన కొంత మంది విలేకరులపై సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ దుమారం లేపింది. సమాజంలో చీడపురుగులు,బ్లాక్‌మేయిలర్లు మీడియాలో ఉండడం సిగ్గుచేటు..ఒకడు వైన్ షాపుల్లో అడుక్కుంటాడు..ఇంకోక్కడు రోడ్లపై వెళ్లే ఇసుక, కలప ట్రాక్టర్‌లను ఆపి డబ్బులు వసూళ్లు చేస్తాడు..కొందరు మద్యం, జూదాట ఆడుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తాడు...కొందరు హత్య,రేప్ కేసుల్లో రాజీ కుదిర్చేందుకు పోలీస్ స్టేషన్‌లలో బ్రోకర్‌లుగా మారుతారు.. .ఇంత దిగజారుడు రిపోర్టర్లతో మెరుగైన సమాజ నిర్మాణం సాధ్యమా అని సదరు లీడర్ పెట్టిన పోస్ట్ మండలంలో దూమారం రేగింది.ఈ పోస్ట్ ఆయా మీడియా యాజమాన్యాలకు చేరినట్లు సమాచారం ఈలాంటి విలేకర్లపై పోలీసు శాఖ కూడా సీరియస్ తీసుకుంది .త్వరలో ఒక్కరి ఇద్దరిపై కేసులు నమోదు అయ్యే అవకాశం కానిపిస్తుంది.యాలాల బస్టాండ్‌లో తప్పతాగి కోట్టాడిన విలేకర్ల సమాచారం పోలిస్ శాఖ ఉన్నతాధికారులు తెలిసింది. ఇకపై రోజు బస్టాడ్ ఆవరణలో పెట్రోలింగ్ పెంచుతామని పోలీసు అధికారులు తెలిపారు.

ప్రభుత్వ స్కూల్‌లో అనంతకోటి మహోత్సవం

టీఎస్ఎస్ఓ పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

కొత్తూర్, నవంబర్ 18, ప్రభాతవార్త :
కొత్తూర్ పురపాలకలోని కొత్తూర్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్(టీఎస్ఎస్ఓ) 5వ వార్షికోత్సవ సందర్భంగా టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మి నివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన అనంత కోటి మహోత్సవం సందర్భంగా స్కూల్ ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా లక్ష్మినివాస్ మాట్లాడుతూ.... ఇక్కడ ఉన్న పరిసర ప్రాంతాల్లో పరిశ్రమలు ఎక్కువగా ఉండడం వల్ల కాలుష్యం పెరిగి విద్యార్థులకు అనేకమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యార్థులు జ్ఞాపకశక్తిని పక్కదారి పట్టించే విధంగా కాలుష్యం ఎక్కువగా ఉందన్నారు. ఈ కాలుష్య నివారణకు విద్యార్థులు, ఉపాధ్యాయులు సహకరించి ప్రతి ఇంట మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించుకోవాలన్నారు. కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రమంతా ఒక పచ్చని దూరంగా తీర్చిదిద్దడమే టీఎస్ఎస్ఓ లక్ష్యమన్నారు.కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, టీఎస్ఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి ఆర్మీ వెంకటేష్, మీసాల వంశీ, జానకిరామ్, వెంకట్ ఉన్నారు.

పాఠశాల మరమ్మతు పనులు ప్రారంభం

పూడూర్ గ్రామ పాఠశాలలో మరమ్మతు పనులను ప్రారంభించిన సర్పంచ్ బాబు యాదవ్

మేడ్చల్, నవంబర్ 18. ప్రభాతవార్త ః
పాఠశాల అభివృద్ధికి పాటుపడటం అభినందనీయమని పూడూర్ గ్రామ సర్పంచ్ బాబు అన్నాడు. మేడ్చల్ మండలం పరిధి పూడూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న మరమ్మతు పనులను సర్పంచ్ శుక్రవారం ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల రూ 20 లక్షల వ్యయంతో గ్రామ పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దేందుకు గాను మరమ్మత్తులు చేసి రంగులు వేసే క్రమంలో సైగల్ ఫౌండేషన్ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నాడు. మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వమే కాకుండా స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని అన్నాడు. సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల అభ్యున్నతికి విషేశమైన కృషి చేస్తున్నారని తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రఘు, ఉప సర్పంచ్ వెంకటేష్, వార్డు సభ్యులు శ్రీకాంత్, శశికుమార్, పాఠశాల అభివృద్ధి కమిటి సభ్యులు మహిపాల్‌రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, చెన్న యాదవ్, నాయకులు రేగు నాగేష్, శంకర్, బాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జగ్గంగూడలో ఆరోగ్యఉపకేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన

జగ్గంగూడలో ఆరోగ్యఉపకేంద్రం భవన నిర్మాణంకు ఆ గ్రామ సర్పంచు సిహెచ్ విష్ణువర్ధన్‌రెడ్డి శంకుస్థాపన చేసిన దృశ్యం

శామీర్‌పేట, నవంబరు 18, ప్రభాతవార్త
జగ్గంగూడ గ్రామపంచాయతీ పరిధిలో ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణంకు 20లక్షల రూపాయలు నిధులు మంజూరు కావటంతో నిర్మాణ పనులకు భూమి పూజ చేసినట్లు జగ్గంగూడ గ్రామ సర్పంచు సిహెచ్ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ-సంపన్‌బోల్ గ్రామాల పరిధిలో ఆరోగ్యఉప కేంద్రం భవన నిర్మాణంకు ఆయన శ్రీకారం చుట్టారు. ఎన్‌హెచ్ఎం నిధులు 20లక్షల రూపాయల మంజూరుతో గ్రామ సరిధిలోని సర్వేనెంబరు 566గల భూమిలో భవననిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచు బుద్ధి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి పద్మ, డాక్టర్ జాన్సీప్రియా, వార్డుసభ్యులు, నాయకులు అనిల్‌రెడ్డి, సాయిబాబు, నాగరాజు, రమేశ్, శివ, మహేశ్, బాల్‌రెడ్డి, వీరస్వామి, నరేందర్‌రెడ్డి, మల్లేశ్, నాగరాజుచారి, జహంగీర్, నారంరెడ్డి, సత్యనారాయణ, లక్ష్మారెడ్డి, రమేశ్, పద్మయ్య, చంద్రమౌళి, రవి, భాస్కర్, కొమురయ్య, బిక్షపతి, యాదయ్య, మల్లయ్య, వీరేశ్, మధు, కవిత, శమంత, రాగిణి, బాల్‌రాజ్, పరమేశ్, తదితరులు పాల్గొన్నారు.

శ్రేష్ట మైదానంలో క్రికెట్ పోటీలు ప్రారంభం

శామీర్‌పేట, నవంబరు 18, ప్రభాతవార్త
శామీర్‌పేట మండల పరిధిలోని శ్రేష్ట మైదానంలో క్రికెట్ పోటీలను గుబ్బా కోల్డ్ స్టోరేజ్ వారు, వాసవీ గ్రూప్స్,సుంటెక్ వారి చేయూతతో శుక్రవారం ప్రారంభించారు. శామీర్‌పేట మండలంలోని శ్రేష్ట మైదానంలో 8రోజుల పాటు జరిగే క్రికెట్‌పోటీలను వారు ప్రారంభించారు. ప్రతి రోజు మూడు మ్యాచ్‌లు జరుగనున్నట్లు వివరించారు. దేశంలోని వివిధ కంపెనీల వారు ఈక్రికెట్ పోటీలలో పాల్గొంటున్నట్లు తెలిపారు. 2022జిపిఎల్ సీజన్ 5. ఈ పోటీలు 8రోజుల పాటు జరగనున్నట్లు నిర్వాహకులు వివరించారు. గుబ్బా కోల్డ్ స్టోరేజ్ హైదరాబాద్ 35ఏళ్ల నాటి స్థాపనతో ప్రస్తుతం పాన్‌కు విస్తరించిందన్నారు. క్రికెట్ టోర్నమెంట్ గుబ్బా ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తుంది. సీడ్, ఫార్మా పరిశ్రమలను ఒకే మైదానంలోకి తీసుకరావటానికి ఉద్దేశించిన వారసత్వంగా పేర్కొన్నారు. ఈ పోటీలు ఈ నెల 18నుంచి 26వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు.

.శామీర్‌పేట మండల పరిధిలోని శ్రేష్టమైదానంలో క్రికెట్ పోటీలను ప్రారంభించిన గుబ్బా కోల్డ్ స్టోరేజ్, వాసవి గ్రూప్స్,సుంటిక్ వారు